## మాచర్ల నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం..!

## అధికారుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి.!

జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ఆగస్టు 22



మాచర్ల నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్, ఎన్.ఆర్.జిఎస్, మున్సిపల్, వ్యవసాయ శాఖల అధికారులతో శుక్రవారం ఆయన విడివిడిగా సమీక్షా సమావేశాలు నిర్వహించారు. పంచాయతీరాజ్, ఎన్. ఆర్.జీఎస్ శాఖల ద్వారా నియోజకవర్గానికి మంజూరైన పలు గ్రాంట్లు, సకాలంలో పనులు గుర్తించి, నిధుల సద్వినియోగంపై అధికారులకు పలు సూచనలు చేశారు. అలానే మాచర్ల పట్టణంలో జరుగుతున్న.., ఇంకా జరగవల్సిన అభివృద్ధిపై, నిధుల సద్వినియోగంపై చర్చించారు. పట్టణంలో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్లు, పట్టణ ఇన్నర్ రింగ్ రోడ్లకు సంబంధించి పలు అంశాలను టౌన్ ప్లానింగ్ ద్వారా సమీక్షించారు. ఖరీఫ్ సీజన్ మొదలైన సందర్భంగా రైతులకు సకాలంలో ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉండేలా చూడాలని వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించాలని ప్రయత్నించే వారిపై నిఘా ఉంచి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులు స్పందించి రోడ్డు కోతకు గురికాకుండా చూడండి



కొయ్యూరు జనసముద్రంన్యూస్, తేది ఆగస్టు 22

గ్రామీణాభివృద్ధిలో రోడ్లు కీలక పాత్ర పోషిస్తాయి.అయితే జోగంపేట నుండి మర్రిపాలెం మధ్య గల తారు రోడ్డు పంట దమ్ముల నెపంతో ఫ్రీ వీల్స్‌తో ట్రాక్టర్లు తిరగడం వల్ల తీవ్రంగా దెబ్బతింటోంది. ముఖ్యంగా చిట్టెంపాడు,గదబపాలెం గ్రామాల మధ్య ట్రాక్టర్ల అతిగా రాకపోకల వల్ల రోడ్డు చీరుకుపోయి,తారు పైకి లేచిపోతోంది.ఈ పరిస్థితి రోడ్డు నాణ్యతను దెబ్బతీస్తుంది.గతంలో ఈ సమస్యపై కూటమి నాయకులు పత్రికా ప్రకటన జారీ చేసినప్పటికీ,అధికారుల నుండి స్పందన లభించలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంలో అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే ప్రజా ధనం వృథాకాక తప్పదని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

## వికలాంగుల పెన్షన్లపై రాజకీయమా?

కొయ్యురు అల్లూరి జిల్లా,జనసముద్రం న్యూస్ ఆగస్టు 22



ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ రద్దు చేస్తూ వారిని ఆఫీసుల చుట్టూ తిప్పుతూ అనవసర కాలయాపన చేస్తోందని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొయ్యూరు మండల కార్యదర్శి వారా నూకరాజు(పండు) తీవ్ర ఆరోపణలు చేశారు.వికలాంగులకు ఆసరాగా నిలిచే పెన్షన్‌ను రద్దు చేయడం వారి జీవనాధారాన్ని దెబ్బతీసే చర్యగా ఆయన అభివర్ణించారు.వికలాంగులు రోజువారీ కనీస ఆర్థిక అవసరాలను కూడా స్వతంత్రంగా నిర్వహించుకోలేని స్థితిలో ఉంటారని,అటువంటి వారికి పెన్షన్ ఒక ఆర్థిక ఊతమని నూకరాజు పేర్కొన్నారు.ఈ పెన్షన్ రద్దుతో వారు తీవ్ర మనోవేదనకు,ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని,దీనిపై సంబంధిత శాఖ మంత్రి లేదా ముఖ్యమంత్రి,
ఉప ముఖ్యమంత్రి నుండి స్పష్టమైన సమాధానం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పెన్షన్లు మంజూరు చేస్తూ ఫోటోలకు ఫోజులిచ్చిన కూటమి నాయకులు వాటిని రద్దు చేసినప్పుడు నిశ్శబ్దంగా ఉండటం విడ్డూరమని నూకరాజు విమర్శించారు.ఈ చర్యలు వికలాంగుల పట్ల చిత్తశుద్ధి లేని వైఖరిని ప్రతిబింబిస్తున్నాయని,
రానున్న రోజుల్లో ఇలాంటి అన్యాయాలు ఇంకెన్ని జరుగుతాయోనని ఆయన ప్రశ్నించారు.రద్దు చేసిన పెన్షన్లను వెంటనే యథావిధిగా పునరుద్ధరించాలని,వికలాంగులకు న్యాయం చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో ఈ అన్యాయాన్ని ప్రజలు గమనిస్తారని హెచ్చరించారు.

## చింతపల్లి మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ నేతలు భారీ ధర్నా




చింత పల్లి అల్లూరి జిల్లా,జనసముద్రం న్యూస్, ఆగస్టు 22

డిగ్రీ కాలేజ్ మొదలుకొని రెవెన్యూ కార్యాలయం వరకు వెయ్యి మంది విద్యార్థిని విద్యార్థులతో మండల స్థాయిలో హాస్టల్ సమస్యలను పరిష్కారం చేయాలని అల్లూరి జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి జీవన్ కృష్ణ జిల్లా కమిటీ సభ్యులు ప్రభాస్ మౌనిక కిరణ్ బాలు మండల కమిటీ సభ్యులు పూర్తిస్థాయిలో మెనో సక్రమంగా అమలు చేయాలని పి జీ విద్యార్థులకు 77 జియో రద్దుచేసి ఫీజి రిమెంబర్ సిమెంట్ ఇవ్వాలని అల్లూరి జిల్లాలో అనేక మండల కేంద్రాలలో సరైనటువంటి హాస్టల్ వసతులు లేక , తరగతి గదులు లేక బాధపడుతున్నారని సొంత భవనాలను వెంటనే నియమించాలంటూ చింతపల్లి మండల కేంద్రంలో ప్రతి హాస్టల్లో హెల్త్ వర్కర్స్ ని నియమించాలి వాచ్మెన్ నియమించాలి లేకపోతే భవిష్యత్తులో ఉద్యమం ఉధృతం చేస్తామని అల్లూరి జిల్లా ఎస్ఎఫ్ఐ కమిటీ మండల స్థాయిలో రెవెన్యూ అధికారి వారికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## జీడీసీసి బ్యాంకు తొలి సమావేశానికి హాజరైన కొత్తగా ఎన్నికైన సొసైటీ చైర్మన్లు



జనసముద్రంన్యూస్,
పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, ఆగష్టు 22 :

జీడీసీసి బ్యాంక్ తొలి సమావేశానికి కొత్తగా ఎన్నికైన కండ్లకుంట(బోయిన చిన్న లింగయ్య), మాచర్ల (సత్యనారాయణ రెడ్డి), పాలువాయి సొసైటీ చైర్మన్లు శుక్రవారం హాజరయ్యారు. వీరిని జీడీసీసి బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు అభినందించారు.

## తెలుగు యువత అధ్యక్షుడు తోపిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం బి ఏ నాగిరెడ్డి గారి పల్లి ఆంజనేయ స్వామి గుడిలో



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగస్టు 22

శ్రావణ మాసంలో 5వ శనివారం సందర్భంగా బి ఏ నాగిరెడ్డి పల్లెలో అన్నమయ్య జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు తోపిరెడ్డి నవీన్ కుమార్ మరియు వారి సోదరులు తోపిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డిఆధ్వర్యంలో బిఏ నాగిరెడ్డి గారి పల్లె లో ఉన్న ఆంజనేయస్వామి గుడిలో పూజా కార్యక్రమాలతో పాటు గొప్ప అన్నదాన కార్యక్రమము జరుగును కావున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, తెలుగు యువత కమిటీ అందరూ,మిత్రులు శ్రేయోభిలాషులు ప్రజలు అన్యధా భావించకుండా సమయపాలన లేనందువల్ల అందరూ విచ్చేసి అన్న ప్రసాదాలను స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరుచున్నాము పేరుపేరునా అందరూ ఆహ్వానితులే.

## గ్రామంలో శాంతిని చేకూర్చాలని. గ్రామదేవతకు విశేష పూజలు.

- ఘనంగా కుందుర్పమ్మకు చండీయాగ హెూమం.
- ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా కల్పించాలని శరణు శరణు.
- కుందుర్పిలో శాంతిని చేకూర్చాలని చండి యాగ హెూమం...





కుందుర్పి, ఆగస్టు 22 జనసముద్రం న్యూస్:

గ్రామంలో హింసకు ,ఘర్షణలకు తావు లేకుండా శాంతియుతంగా ప్రజలు ఉండేలా శాంతిని చేకూర్చాలని కుందుర్పి గ్రామదేవత మూర్తి ,ఆదిశక్తి ,శక్తి స్వరూపిణి గొప్ప మహిమాన్వితరాలు అమ్మవారు కుందుర్పమ్మకు అర్చకులు, గ్రామస్తులు ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలు చేపట్టారు. శుక్రవారం శ్రావణమాసం శుభ సందర్భంగా. మండల కేంద్రమైన కుందుర్పిలో గ్రామ దేవత అయిన కుందుర్పమ్మ ఆలయం ఎదుట గ్రామంలో శాంతిని ప్రసాదించాలని కోరుతూ అర్చకులు కార్తీక్ ఆధ్వర్యంలో మంత్రోచ్చారణ నడుమ, గ్రామ ప్రజల, గ్రామ పెద్దలు, మధ్యన చండీయాగం హెూమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయం ప్రక్కన వెలసిన కనకదుర్గమ్మ మరో ఆలయంలోనూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలత దేవత విగ్రహానికి వెండి ముఖకవచాలను ధరింపజేసి వివిధ రకాల పూలమాలతో శోభాయమానంగా అలంకరించారు.
ఆలయంలో అమ్మవారికి ,అభిషేకం కుంకుమార్చన ,ఆకు పూజ, చండీయాగ హెూమం , మహా మంగళారతి, తదితర విశేష పూజా కార్యక్రమం చేపట్టారు. అమ్మవారికి భక్తాధులును సందర్శించి మెక్కలు తీర్చుకొని తీర్థప్రసాదాలును స్వీకరించారు. గ్రామంలో వర్షాలు సకాలంలో విరివిగా కురియాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, కరువు కాటకాలు గ్రామంలో దరిచేర కుండా చూడాలని, ప్రజలను ఎల్లవేళల సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండేలా మి కరుణ కటాక్షాలు ఉండాలని జగత్ ఆదిశక్తి మాతను శరణు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సత్యనారాయణ శాస్త్రి, లక్ష్మణమూర్తి, ఏ, రాధాకృష్ణ, కొల్లారప్ప, కళ్యాణి, ఓబళేష, మల్లికార్జున, రామమూర్తి,
లక్ష్మణమూర్తి ,నరేష్, రమేష్, గోవిందు, శ్రీరాములు, ఈ, మల్లికార్జున, మహిళలు, పాత్రికేయులు,బి, కోదండరాములు, చిరంజీవి, రంగస్వామి ,ఈశ్వర తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాదారుల సమస్యలను పరిష్కరించాలని ఏకకరువు

- -సమస్యలు పట్టించుకోకపోతే ఎలా.?.
- -ఏజీఎం, ఆర్ఎం, అధికారులకు ఖాతాదారులు వినతి.
- -సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం . - పట్టిపీడిస్తున్న సిబ్బంది కొరత..
- -కెనరా బ్యాంక్ ను తనిఖీ చేసిన ఏజీఎం, ఆర్,యం,.
- -ఏజిఎం ప్రదీప్ కుమార్, ఆర్ ఎం శ్రీనివాసులు బ్యాంకు ను తనిఖీ.



కుందుర్పి, ఆగస్టు 22 జనసముద్రం న్యూస్: :

స్థానిక కెనరా బ్యాంక్ శాఖలో ఖాతాదారులు మా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బెంగళూరు హెడ్ ఆఫీస్, ఏజీఎం, ప్రదీప్ కుమార్, ఆర్,యం, శ్రీనివాసులుకు ఖాతాదారులు సమస్యలపై ఏక కరువు పెట్టారు. శుక్రవారం ఏజిఎం, ఆర్ఎంలు ఆ బ్యాంకును సందర్శించి తనిఖీ చేశారు. ఈ క్రమంలోనే వారికి ఖాతాదారులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వారికి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఖాతాదారులు మాట్లాడుతూ. తథార్లు సమస్యల పరిష్కరించకపోతే ఎలా అని అధికారులును ప్రశ్నించారు.
మండల కేంద్రమైన కుందుర్పిలో వెలిసిన ఒకే కెనరా బ్యాంక్ కలదున్నారు. తద్వారా ఖాతాదారులు ,రైతులు,మహిళా సంఘాలు, ఉద్యోగులు ,బ్యాంకులో ఆర్థిక లావా దేవీలును కొనసాగించడంలో చాలా రద్దీ నెలకొంది అన్నారు. దీంతో ఖాతాదారులు సకాలంలో పనులు జరగక తీవ్ర ఇకట్లు ఎదుర్కొంటున్నారన్నారు. కెనరా బ్యాంకులో ఒకే నగదు కౌంటర్ తో ఖాతాదారులుకు తీవ్ర జాప్యం జరుగుతుందని, మరొక నగదు కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. గత రెండేళ్లుగా సి.బి. ఏటీఎం కేంద్రం మూతపడి నిరుపయోగంగా నెలకొందని, దీన్ని వెంటనే పునరుద్ధించాలని కోరారు. ఖరీఫ్ రుణాలు మంజూరులో రైతులకు గ్రామాల వారీగా రుణాలురెన్యువల్‌తేదీలను ప్రకటించిన తరుణంలోనే అమలుపరచాలన్నారు.
మహిళా సంఘాలకు సంబంధించిన వారి ఖాతాలలో అమౌంట్ డెబిట్ అవుతుందని వివరించారు. బ్యాంకు ఖాతాదారులకు ఏజిఎం, ఆర్ఎంలకు ఫిర్యాదు చేయడానికి ఫిర్యాదు బాక్సులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మీరు మా సమస్యలు పరిష్కరించకపోతే, మీ బ్యాంకు లావాదేవీల అధికం కాగా, వేరే బ్యాంకు ఏర్పాటుకు ఎన్ఓసి ,ఇవ్వాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కాస్త ఆలస్యం అవుతుందని, సిబ్బంది కొరత ఉందని, సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో అపిలేపల్లి గ్రామ సర్పంచ్, భర్త, అతాఉల్లా,హరిదాసులు ఈ, రాము, మాజీ జెడ్పిటిసి, రాజగోపాల్,నాగేంద్ర,తదితరులుపాల్గొన్నారు.

## నేడు గొల్ల రమాదేవి పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అన్నసంతర్పణం

రైల్వే కోడూరు జనసముద్రం, న్యూస్ ఆగస్టు 22





ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం జాతీయ ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న ముక్కా వారి పల్లె గ్రామస్తులు గొల్ల రమాదేవి పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు గొల్ల. అమర్నాథ్ రెడ్డి, గొల్ల. వైభవ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు సమీపంలోని పెద్దఓరంపాడు, రాళ్లచెరువు పల్లి ,పాపిరెడ్డి పల్లి, మూడు ప్రధాన గ్రామాల మధ్యన వెలసియున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం నందు రమాదేవి గారి పుట్టినరోజు సందర్భంగా ఎంతో మంది వృద్ధులకు దివ్యాంగులకు బాల బాలికలకు అద్భుతమైన మహా అన్న సంతర్పణం23-08-2025 అన్నదానం మధ్యాహ్నం 12 గంటల నుండి ప్రారంభం అవుతుందని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ మరియు 100 అవార్డుల గ్రహీత పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి జీవనజ్యోతి ఆనంద నిలయం డైరెక్టర్ పాణ్యం లోకేష్ బాబు వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య జీవనజ్యోతి ఆనంద నిలయం గౌరవ అధ్యక్షులు చల్లా లక్ష్మీకర్ రెడ్డి ఓ ప్రత్యేక సమావేశంలో జీవనజ్యోతి ఆనంద నిలయం ప్రాంగణంలో తెలిపారు
ఇలాగే సమాజంలో ప్రతి ఒక్కరూ వారి పుట్టినరోజులు మరియు పెళ్లి రోజులు మొదలగు శుభకార్యాలకు అన్నదానం జరిపించవలసిన వారు ఒక వారం రోజులు ముందుగా క్రింది ఫోన్ నెంబర్ల ద్వారా నమోదు చేసుకొని జరిపించు అవకాశం కలదని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం గౌరవ అధ్యక్షులు చల్లా లక్ష్మీకర్ రెడ్డి ప్రత్యేకంగా తెలిపారు
9030068619,7382868619,7893603901, 9703105755,94408833548501005384.

## కంచర్ల వీరయ్య పార్టీ కి చేసిన సేవలు మారువలేనివి



పుల్లల చెరువు,ఆగస్టు 23 జనసముద్రం న్యూస్.

వైసీపీ నాయకులు,ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ దివంగత నేత కంచర్ల.వీరయ్య పార్టీ కి చేసిన సేవలు మరువలేనివనిపలువురు వైసిపి నాయకులు అన్నారు. మండల కేంద్రమైన పుల్లల చెరువు లో కంచర్ల.వీరయ్య వర్ధంతి వేడుకల ను కుటుంబ సభ్యులు,వైసిపి నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.వీరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ,కాంగ్రెస్,వైసీపీ పార్టీలకు వీరయ్య సేవలు మారువలేనివన్నారు. పార్టీకోసం కష్టపడి పనిచేసి మండలంలో పార్టీ పటిష్ఠతకు ఎనలేని కృషి చేశారన్నారు.ఆయన గతంలో మార్కెట్‌యార్డ్‌వైస్ చైర్మన్ గా పని చేశారన్నారు.వైసిపి కార్యకర్తలకు అండగావుంటూ వారికి భరోసా కల్పించిన వ్యక్తి వీరయ్య అన్నారు.అందరికి తలలో నాలుకలా మెలిగి అందరి మన్ననలు పొందిన వ్యక్తి వీరయ్య అన్నారు.అలాంటి మహా వ్యక్తి ని స్మరించుకోవడం మన అదృష్టమన్నారు.
వీరయ్య కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,పార్టీ పరంగా కుటుంబానికి తమ సహాయ సహకారాలుంటాయని వైసిపి నాయకులు తెలిపారు.
ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు పులిహోర ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ దోమకాల.వెంకటేశ్వర్లు, ఎర్రగొండపాలెం మండల కన్వీనర్ ముసలారెడ్డి,రాష్ట్ర పంచాయతీ రాజ్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ భూమిరెడ్డి.సుబ్బారెడ్డి, సర్పంచులుఆవుల.కోటిరెడ్డి,తమ్మినేని.సత్యనారాయణరెడ్డి,ఆవుల.రమణారెడ్డి,జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి కొర్లకుంట.జానకీ రఘు,వేముల.వెంకటేశ్వర్లు, లింగంగుంట్ల.ప్రసాద్,కంచర్ల.ఏడుకొండలు,కంచర్ల. దినేష్,డి.ఖాసీంవలి,బాజి,దాసీహనుమంతరావు,కుదుముల.కాశయ్య,కాసా.హనుమంతరావు, కుదుముల సుందరరావు మహిళా నాయకురాలు వేముల. రమణమ్మ,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కె. జి. బి. వి. పాఠశాలలో పోక్స్ చట్టం పై అవగాహన సదస్సు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ సూచనలు మేరకు




జనసముద్రం న్యూస్ ఆగస్టు 22

కొయ్యురు మండలం అల్లూరి జిల్లా లో మంచి స్పర్శ, చెడ్డ స్పర్శ యాప్ ఉపయోగాలు, ఆత్మ రక్షణప్రాముఖ్యత గురించి ఆవశ్యకతతో కూడిన అవగాహనా సమావేశం అల్లూరి జిల్లా, ఎస్పీ అమిత్ బర్దార్ సూచనలు మేరకు వేణుగోపాల్ మహిళా పోలీస్ స్టేషన్, డిఎస్పీ కొయ్యురు లోనికె. జి. బి. వి. పాఠశాల లో నిర్వహించడం జరిగింది. కొయ్యురు ఎస్. ఐ.ఈ సమావేశం లో పాల్గొన్నారు